# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

సోమవారం 25.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







# ఖరీఫ్‌కు ఎల్‌నినో ఎఫెక్ట్?

## అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం

## అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ



**ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.**

**ఢిల్లీ:** ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జారీచేసిన ఆదేశాల ప్రకారం.. ప్రతి జిల్లాలో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికలు రూపొందించాలి. ముఖ్యంగా తక్కువ నీటితో, తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించింది. ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కరవును తట్టుకునే విత్తన రకాలను అందుబాటులో ఉంచాలని, విత్తన నిల్వలు, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేసింది. ఈసారి వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 92 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని, 35 శాతం వరకు కరవు పరిస్థితులు (మిగతా 6లో..)

# విద్యుత్ వినియోగదారులందరీపై ఆర్డీఎస్ఎస్ పిడుగు

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



వివరాలు 6లో

రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులందరీ పై పెను భారం పడే పథకానికి ప్రభుత్వం అంగీకరించడం దారుణమని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# ముంబైపై ఘన విజయంతో ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్

## ఢిల్లీ, పంజాబ్, కోల్‌కతా ఇంటికి



వివరాలు 6లో

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

## ఏపీ సర్కారుకు హరీశ్‌రావు డిమాండ్



వివరాలు 6లో

# బంకీపూర్ అసెంబ్లీ స్థానం నుంచి జన్ సురాజ్ పార్టీ పోటీ



వివరాలు 6లో




**ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్‌లో ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడించారు.**

**అమరావతి :** ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్‌లో ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజికవర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న వైసీపీ నేతలు జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయమని అన్నారు.. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే చంద్రబాబుకు బీపీ ఎందుకు వస్తోంది ? అంత ఫ్రస్టేషన్ ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ, నిత్యం ప్రజా గొంతుకై నిలిచే ప్రొ. నాగేశ్వర్‌పై దగ్గరుండి కేసులు పెట్టించడం దారుణం కాదా? అని అన్నారు. మొక్కజొన్న కనీస ధర రూ.2,400 అయితే ఈ ఏడాది రూ.1,400- రూ.1,600 లు కూడా రాలేదని పేర్కొన్నారు. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో కొంత మంది కాపు సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను, తమకు సంబంధించిన రైతు గోడౌన్‌లో నిల్వచేసు కుంటే, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తన అనుచరులతో దాడులు చేయించారని ఆరోపించారు. ఆ రైతులపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని వెల్లడించారు. ప్రతిపక్షం గొంతు నొక్కి, పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ ఎంత కాలం పాలిస్తారని అన్నారు. ప్రభుత్వ అక్రమాలు, అణచివేతలు, కక్షసాధింపులపై తమ పోరాటం ఆగదని, ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ ఎప్పటికీ గళం విప్పుతూ ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# ఎన్టీపిసి యాష్ పాండ్ బూడిదతో ప్రాణాలకు ప్రమాదం

## పట్టించుకోని పాలకులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అక్బర్ నగర్‌లో ఎన్టిపిసి యాష్ పాండ్ బూడిద మళ్లీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ బలమైన గాలులతో బూడిద దుమ్ము ఎగసిపడి ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు ఈ సమస్యపై ఎందరో అధికారులకు మా మొర విన్నవించు కోవటం జరిగింది. ఐనా ఇదివరకు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఎన్టిపిసి నిర్లక్ష్యం వల్ల బూడిది ఇదురు గాలులు వచ్చినప్పుడు మా ఇండ్లల్లోకి,మా బావుల్లోకి చేరడం ద్వారా ఆ నీటిని మేము,మామూగజీవులు మేకలు, ఆవులు తాగడం వలన ఆ మూగజీవులు కూడా ప్రమాదంలో పడుతున్నాయి, ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మా గ్రామంలో బూడిద ద్వారా ఎంతో మంది మరణించడం జరిగింది. అలాగే మూగజీవులు కూడా మరణించడం జరిగింది. బూడిదతో మా





జీవనం కష్టంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ బూడిద ద్వారా భయంతో మా ప్రాణాలను అరచేతిలో పెట్టు కోవటం జరుగుతుంది. కావున సంబందిత అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

# అనాథ ఆశ్రమంలో లయన్ గిరిగౌడ్ మమతల పెళ్లిరోజు వేడుక

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్ లయన్ మొగుళ్ళ గిరి గౌడ్- మమత ల పెళ్లిరోజు వేడుక ఆనందసదనం అనాథ- వృద్ధాశ్రమము లో క్లబ్ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిగౌడ్ మమతల చేతులమీదుగా ఆశ్రమానికి యాభై కేజీల బియ్యం, ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు అందించారు. ఇరువై మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ లయన్ గుండాల మురళీధర్, సెక్రటరీ రమేష్ నాయక్, మరియు కోశాధికారి లయన్ బొడ్డు సుందర్, లయన్ క్లబ్ మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రన్ గౌడ్, లయన్ పూర్ణ చంద్రశేఖర్, లయ



న్ చింతకింది మురళి, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ పద్మా రెడ్డి, లయన్ గణేష్, లయన్ లక్ష్మణ్, లయన్ శ్రీనివాస్, లయన్ సురేష్, లయన్ నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

## ధాన్యానికి కనుగుణంగా వాహనాలను సమకూర్చాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ధాన్యం కొనుగోలు, తరలింపు, జన గణన ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, వాహనాల్లో లోడింగ్, రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోళ్లు, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా శాఖ .. అలాగే జన గణనపై సీపీఓ శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లతో ఆదివారం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా మొత్తం వచ్చిన ధాన్యం ఎంత? ఇప్పటి దాకా కొనుగోలు చేసింది ఎంత? అని అడిగి తెలుసుకున్నారు.తహసీల్దార్లు అందుబాటులో ఉండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు తనిఖీ చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగో



ళ్ల వేగంగా పూర్తి చేయాలని, అక్కడి వాహనాలు, హమాలీలను మరో కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పరిశీలిస్తు పూర్తి అయిన వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు.జిల్లాలో జన గణన పకడ్బందీగా వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండలాల వారీగా పురోగతి పై ఆరా తీశారు. ఛార్జ్ అధికారులు తమ పరిధిలోని సూపర్ వైజర్లు, ఎన్యూమ రేటర్లతో సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించి.. వివరాలను గడువులోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంతర్గాం తహాశీల్దారుకు సన్మానం



టి టి ఎస్ కాలనీ జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంతర్గాం తహశీ ల్దారును స్వాగతిస్తూ, శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి టి ఎస్ అంతర్గాం కాలనీ జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీ ల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం టి టి ఎస్ అంతర్గాం కాలనీకి సంబంధించిన బర్మా కాందీ శీకుల కార్మికులు ఇండ్ల స్థలాలు కేటాయింపు లేకుండా, కార్మికులకు కొందరికి ఇల్లు కూలిపోయి, ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి అని వెంటనే ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మా టి టి ఎస్ అంతర్గం కాలనీ కార్మికులకు త్వరగా న్యాయం చేయాలని అంతర్గాం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు కార్మిక నాయకులు, అధ్యక్షులు ఇండిబెల్లి రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



25 వసంతాల తర్వాత కలిసిన స్నేహబంధం

వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999--2000 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఇరవై ఐదేళ్ల తర్వాత చిన్ననాటి మిత్రులు ఒకేచోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు వారు చేసిన అల్లరి ఒకరితో ఒకరు పంచుకున్నారు..పాఠశాల ప్రాంగణంలో ప్రారంభమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమకు విద్యను నేర్పిన గురువులను పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. ఆనాటి గదులు, మైదానం, ఫోటోలతో నిండిన హిస్టరీ బోర్డులను చూస్తూ పాత స్మృతులు మళ్లీ తెరపైకి వచ్చాయి. అనంతరం సహపంక్తి భోజనంలో కలిసి చేస్తూ భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు."పాఠశాల మాత్రమే కాదు మా జీవితపు పునాది ఇదే" అంటూ కొందరు పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో మాట్లాడారు. ప్రతి ఏడాది ఇలాగే ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి పాఠశాల--విద్యార్థుల బంధాన్ని బలపరచాలని మిత్రులందరూ కలిసి అనుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అందోల్‌ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొంగలు పడ్డారు

వాస్తవం : అందోల్

అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొంగలు పడ్డారు. అందులో ఉన్న ఫర్నిచర్ అంత దోచుకుపోయారు. గత టిఆ ర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తన ఆఫీస్ కార్యక్రమాలు అందులో నుండే చేసేవారు. నిత్యం రద్దీగా ఉ ండి కలకలాడేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అది వాస్తుకు లేదని అందులో అడుగు కూడా పెట్టలేదు అ ప్పటినుండి అది నిరుపయోగంగా మారి పోవడంతో దొంగ లు అదే అ దను గా భావించి అందులో తాళాలు పగలగొట్టి అందులో ఉన్న కుర్చీలు బల్లాలు అందులో ఉన్న ఫర్నిచర్ సామాను ఎత్తుకుపోయారు. అది నిరూపయంగా మారడంతో సంబంధిత అధికారులు సైతం దానిని కన్నెత్తి కూడా చూడక పోవడంతో దొంగలకు అనువుగా మారి సామాను తొలగించ డానికి సులువుగా మారింది. ఏది ఏమైనా మంత్రి అందులో కాలు పెట్టకపోయినా ఏప్రభుత్వ కార్యాలయంకైనా ఇచ్చి ఉం టే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల వేచ్చించి నిర్మించిన క్యాంపు కార్యాల యం నిరుపయోగంగా మారడంతో పలువురు అసంతృప్తి వ్య క్తం చేస్తున్నారు. చివరికి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చిన అది





వాడుకునే వారని వారు అభిప్రాయపడుతున్నారు.

# నేరడుగుంటలో మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిస్తాం

## సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్

వాస్తవం : ఆందోల్

నా గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించ డమే లక్ష్యమని దానికోసం కృషి చేస్తానని అందోల్ మండలం నేరేడు గుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ స్పష్టం చేశా రు. ఆయన గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థా పన చేసిన అనంతరం మాట్లాడారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేనందున మురికి కాలువలు ఓపెన్గా ఉండడంతో దుర్వాసన వస్తుందని దాని ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేరేడు గుంట, మధి ర గ్రామం అయిన మక్తగూడెం గ్రామాలకు అండర్ డ్రైనేజీ వ్యవస్థ కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామస్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలియపరిచారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కోదండ ఈశ్వర్, వా ర్డు సభ్యులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశం

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిర్మించిన ఇం దిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఆదివారం నిర్వహించగా వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం పాల్గొని లబ్ధిదారు లకు శుభాకాంక్షలు తెలిపి వస్త్రాలు అందించారు. పేద ప్రజల కు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు స్వంత ఇంటి సంతో షాన్ని పొందుతున్నరని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మం జూరు చేయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్ర భుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు లబ్ధి



దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సు ద్దాల సర్పంచ్ నాగరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేత

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఇటీవల కోటపల్లి మండలం గ్రామం బొప్పారంలో బి ఆర్ ఎస్. కార్యకర్త జెల్లా శంకర్ తండ్రి. కొమురయ్య అకాల మర ణం చెందడం జరిగింది విషయం తెలుసుకున్న మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జెడ్ పి వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని చెప్పి లిబాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ధ నంజై నీలంమనోహర్ కోటపల్లి మండల సోషల్ మీడియా బాపు నాయక్ రాజ్ కుమార్ యాదవ్. దుర్గం తిరుపతి. ల



క్కం. తిరుపతి. గంగారం. సాగర్. వినోద్ తిరుపతి. వెంకటి. వసంతు.పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తులు , స్నేహితులు ఆర్థిక సహాయం



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల ప్రభాకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు మృతుడిది నిరుపేద కుటుంబం మృతుడికి ఇద్దరు సంతా నం ఒక కూతురు, కుమారుడు కావడంతో అతని కు టుంబానికి అండగా గ్రామస్తులు మరియు అతని పదవ త రగతి స్నేహితులు అందరూ కలిసి మృతుడి యొక్క భార్య పిల్లలకు 2,13,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ నన్నే బోయిన పార్వతమ్మ ర మేష్(చంటి ),ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పా లుట్ల బాబయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోప్పని నగేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సామ రాజు,బిఆ ర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, న న్నే బోయినా లింగయ్య, ఎస్ కే సర్దార్, బోప్పని నాగయ్య, బైరెడ్డి సైదిరెడ్డి, రాచూరి అంజయ్య, రాచూరి యాదయ్య, కేసాని చంటి, నాగిళ్ల లింగయ్య, పాంపాటి అంజి, నారా యణరెడ్డి,సతీష్, జోజి, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బతండా కన్నెంకుంటా చెరువు మట్టి అక్రమ రవాణా



## అర్ధరాత్రి జేసీబీలు, టిప్పర్లతో తరలింపు

## సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

వాస్తవం : మద్దూరు

మద్దూరు (దూల్మిట్ట) దుబ్బతండా గ్రామపంచాయతీ పరిధి లోని కన్నెంకుంటా చెరువు మట్టిని సర్పంచ్ పాల్య రమేష్ అక్రమంగా అమ్ముకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నా రు. గతంలోనే జేసీబీలు,టిప్పర్ల సహాయంతో లక్షల విలువ చేసే చెరువు మట్టిని ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తుం డగా గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కొన్ని రో జులు ఆగిన అనంతరం మళ్లీ శనివారం రాత్రి 11:00 గం టల సమయంలో అదే జేసీబీలు, టిప్పర్లతో లక్షల రూపా యల విలువైన చెరువు మట్టిని తవ్వి హుస్నాబాద్‌లోని ఇటు క బట్టీలకు తరలించి అమ్ముకున్నారని ఆరోపణలు వస్తున్నా యి. ఇదివరకే హెచ్చరించినా సర్పంచ్ పని తీరులో మార్పు రాలేదని,అధికారం ఉంది అని తన స్వంత నిర్ణయాలతో చెరువు మట్టిని అమ్ముకొని లక్షలు దండుకుంటున్నారని గ్రా మస్తులు మండిపడుతున్నారు. రెవెన్యూ అధికారులు పట్టిం చుకోకపోవడం వలన వారికి కూడా మామూళ్లు ముడుతు న్నాయని, అందుకే చెరువు మట్టి దోపిడీ యథేచ్ఛగా జరుగు తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వె ంటనే స్పందించి అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న స ర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెరువును ప రిరక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా పాలనలో పరిహారాల కోసం ఎదురుచూపులు

### నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాలు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయాలి

### పూర్వ గుడాటిపల్లి భూ నిర్వాసితుడు బద్దం శంకర్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

గౌరవెల్లి ప్రాజెక్టు కు 2007లో పునాది పడినా, 2009వ సంవత్సరంలో ప్రారంభించినా కూడా నేటికీ పూర్తి కాకపోవడం, పూర్తి పరిహారాలు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని గౌరవెల్లి ప్రాజెక్టులోని పూర్వ గుడాటిపల్లి లో గల పరిహారం అందని భూ నిర్వాసితుడు బద్దం శంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ మాకు పూర్తి పరిహారాలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇంకా 50 ఎకరాల భూమి సేకరించి ఈ భూమికి మరియు అందులో ఉన్న బావులు, కట్టడాలకు పరిహారాలు ఇవ్వవలసి ఉంది. పెంపులో భాగంగా నిర్వాసితులైన గిరిజనులకు కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు రాలేదు. రాష్ట్రంలోని మిగతా ప్రాజెక్టుల్లో గల భూ నిర్వాసితులకు అన్ని రకాల పరిహారాలు చెల్లించి సమస్యల్ని పరిష్కరిస్తుండగా మేమేం పాపం చేశామని గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులు తమ ఆవేదనను బాధను వ్యక్తం చేస్తున్నారు. జద్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన అనిరుద్ రెడ్డి, ఉదండాపూర్ నిర్వాసితులకు, పాలకుర్తి ఎమ్మెల్యే





యశస్విని రెడ్డి పరిధిలో ఉన్న చౌక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులకు, మంథని ఎమ్మెల్యే మరియు మంత్రి అయిన శ్రీధర్ బాబు పరిధిలోని చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాసితులకు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని ఘనప సముద్రం రిజర్వాయర్ లోని నిర్వాసితులకు పరిహారాలు అందించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు? ఈ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు ప్రాజెక్టుల భూసేకరణ నిమిత్తం వందల ఎకరాల భూములకు మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు తదితర పరిహారాలన్నీ ఇప్పిస్తున్నారు కానీ హుస్నాబాద్ ఎమ్మెల్యే,మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ తన పరిధిలో గల ఒకే ఒక్క ప్రాజెక్టు గౌరవెల్లి రిజర్వాయర్ లోని 50 ఎకరాల భూమికి ఎందుకు ఇప్పించలేకపోతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయింది. మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పే ప్రతి మీటింగ్ లో గౌరవెల్లి ప్రాజెక్టు ప్రస్తావన తీసుకు వస్తున్నారే గాని, పూర్తిగా ఇచ్చింది లేదు పరిహారాలు వచ్చింది లేదన్నారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాలు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్వాసిత రైతులు గాని ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ,సీపీఐ లు కూడా ఎలాంటి ధర్నాలు, ఆందోళనలు చేయకపోవడం మంత్రికి కొంత ఇబ్బంది లేకుండా ఉందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి మాకు ఏదో చేస్తుందని ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ కూడా ఓర్చుకున్నాం. ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నది. అయినా కూడా పూర్తి పరిహారాలపై స్పష్టత లేదు. ఇకనైనా గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వవలసిన భూములు, కట్టడాల పరిహారాలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇప్పించి ప్రాజెక్టు పూర్తి చేయాలని గుడాటిపల్లి నిర్వాసితుల తరఫున బద్దం శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆసరా పింఛన్ తనిఖీలకు ముందు సమాచారం అందించాలి

### సిరిసిల్ల పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

ప్రభుత్వం అన్ని రకాల ఆసరా పింఛన్‌లను తనిఖీ చేస్తున్నారని, దీనిలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్నారని, పింఛన్‌దారులకు సమాచారం లేకుండా జరగడంతో వారు పింఛన్ కోల్పోయే పరిస్థితి ఉందని, కావున ఏ ప్రాంతంలో ఏ టైం వరకు ఏ తేదీ వరకు ఆ ప్రాంతం పేరు తనిఖీ చేసే ప్రదేశం పేరు వివరాలు ముందుగా ప్రజలకు మున్సిపల్ అధికారులు తెలియజేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్ కోరుతున్నారు. ఈ సందర్భంగా బియ్యంకార్ సమావేశంలో మాట్లాడుతూ...పింఛన్ తనిఖీ చేసే చోటు తెలియ రాకపోవడం వలన వారి పింఛన్ కోల్పోయే అవకాశం ఉన్నదని, కావున ప్రతి పింఛన్ దారకు మీరు తగిన సమాచారం ఇవ్వాలని, కొన్ని వార్డులలో ఇంటింటికి తిరుగుతున్నారని,కొన్ని వార్డులలో ఒకే ప్రదేశంలో కూర్చొని తనిఖీ చేస్తున్నారని, దీనివలన వృద్ధులకు వికలాంగులకు అనారోగ్యంతో ఉన్న వారికి కూర్చున్న చోటికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, రాలేకపోతు




న్నారని, ఆసరా పింఛన్ తోనే జీవితాన్ని ఎల్లా తీసుకునేవారు చాలామంది ఉన్నారని, కొంతమంది ఊర్లకు వెళితే సమాచారం తెలవక పింఛన్ కోల్పోయే ప్రమాదం ఉందని,అందుకు మున్సిపల్ లో ప్రత్యేక కౌంటర్ తెరిచి పింఛన్ లను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి కార్యదర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యులు మడికొండ శ్రీనివాస్, వేముల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పండ్లు కొనడానికి వచ్చి పదివేలు మాయం చేసిన వ్యక్తి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

గొల్లపల్లి శనివారం అంగట్లో మామిడి పండ్లు కొనుగోలు చేస్తానని చెప్పి వచ్చిన ఓ వ్యక్తి, మహిళను మతిస్థిమితం లేకుండా చేసి రూ.10 వేల నగదును మాయం చేసిన ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు రంగు రాజవ్వ (60) తెలిపిన వివరాల ప్రకారం... గత కొద్ది రోజులుగా గొల్లపల్లి బస్టాండ్ ఆవరణంలో శనివారం అంగట్లో మామిడి పండ్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తోంది. మామిడి పండ్లు అమ్మి వచ్చిన డబ్బులతో పాటు కొనుగోళ్ల కోసం ఉంచుకున్న నగదును పెట్టెలో భద్రపరిచింది. శనివారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో ఓ వ్యక్తి మామిడి పండ్లు కావాలని వచ్చి రాజవ్వతో మాట్లాడాడు. అనంతరం ఆమెను మతిస్థిమితం లేకుండా చేసి, తన వద్ద ఉన్న నిమ్మకాయలు ఇచ్చి మళ్లీ వస్తానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత రాజవ్వకు స్పృహ రావడంతో పెట్టెలో చూసేసరికి రూ. 10 వేల నగదు కనిపించలేదు. దీంతో బాధితురాలు లబోదిబోమంటూ బోరున విలపించింది. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# ముదిరాజ్ సింహలోకనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాస్తవం : తంగళ్ళపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సింహలోకనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఈనెల 26న గ్రాండ్ లాన్స్ జలవిహార్, నెక్లెస్ రోడ్, హైదరాబాద్ లో ముదిరాజ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ సింహలోకనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి తంగళ్ళపల్లి మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ముదిరాజులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి, ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు కోడి అంతయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రంగు అంజయ్య, కొంగరి మల్లేశం, రంగు రాములు, కోడి వెంకటి, రంగు ల



క్ష్మీనరసు, కోడి రాజలింగం, గడ్డ మీద అంతయ్య, రంగు రాజు, మల్లేశం, నరసయ్య, సంజీవ్, బుచ్చయ్య, దేవయ్య,నాగరాజు, ప్రశాంత్, అనిల్, ప్రదీప్, భూమయ్య, ఎల్లయ్య తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ. ..కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ఇంటి లేని నిరుపేదకు ఇందిరమ్మ గృహం అందించడం జరుగుతుందని, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రూ.500 లకే వంట గ్యాస్ అందించడం జరుగుతుందని, గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతుందని, పిసిసి అధ్యక్షులు బొ



మ్మ మహేష్ గౌడ్ సారథ్యంలో గ్రామ గ్రామాన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి, చిలుక భూమేష్, మహమ్మద్ సలీం, పెరుమాండ్ల తిరుపతి, వేల్పుల దేవస్వామి, దెబ్బటి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# జోన్ చైర్ పర్సన్ సమక్షంలో చలివేంద్రాలని ప్రారంభించిన మేయర్ మహంకాళి స్వామి

వాస్తవం : ఎన్టిపిసి మేడిపల్లి

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టీటీసీ, ఎఫ్ సి ఐ మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని పలుచోట్ల జోన్ చైర్ పర్సన్ లయన్ నార్ల ప్రసాద్ ఆధ్వర్యంలో మేయర్ మహంకాళి స్వామి చలివేంద్రాలని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జూన్ చైర్పర్సన్ లయన్ ఆర్ల ప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలం ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని రోడ్డు మీద వెళ్లే ప్రయాణికులు, ప్రజలకు చల్లటి నీరు అందించాలనే ఉద్దేశంతో దాతలు క్రీస్తు శేషులు నార్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నార్ల ప్రసాద్ క్రీస్తు శేషులు కొలిపాక సతీష్, బుచ్చయ్య జ్ఞాపకార్థంగా, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, స్ఫూర్తి లయన్స్ క్లబ్, జ్యోతినగర్ ప్రగతి క్లబ్ వారు సహకారంతో ముఖ్య అతిథిగా వచ్చినటువంటి మేయర్ మహంకాళి స్వామి చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్య



క్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, జోన్ చైర్ పర్సన్ లయన్ నార్ల ప్రసాద్, లయన్స్ క్లబ్ ముఖ్యులు పి డి జి ఎల్ ఎన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, గంగాధర్, జివిటి ఎల్ ఎన్ బంక రామస్వామి, ఆర్ సి ఎల్ ఎన్ రాజేందర్, జెడ్ సి నార్ల ప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్ కొమురవెల్లి సుధాకర్, మామిడిపల్లి శ్రీధర్, రేణు కుంట చందర్, మహేందర్ రెడ్డి, కొలిపాక సతీష్, రాహుల్ రోహిత్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై ఎమ్మెల్యేనే ఫిర్యాదు చేయడం విడ్డూరం

## నియోజకవర్గంలో జరిగిన భూకుంభకోణాలను ఆధారాలతో సహా బయటపెడతా

## తోకల శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రభుత్వ భూముల కబ్జాపై స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో జరుగుతున్న భూ కుంభకోణాలపై స్థానిక ఎమ్మెల్యే పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే హయాంలోనే నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. పైగా వాటిని కాపాడాలని బుద్ధ భవన్ లో హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేస్తూ రిప్రెసెంటేషన్ ఇవ్వడం విచిత్రంగా ఉందని అన్నారు. అందులో నర్సా బాయ్ కుంట, అప్పచెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే సిఫార్సు చేయడం వింతగా అభివర్ణించారు. 20 సంవత్సరాల నుండి పట్టించుకోని చెరువులను ఇప్పటికైనా కాపాడాలని చెప్పడం సంతోషమన్నారు. వీరి నిర్లక్ష్యం వల్లనే రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని దాదాపు అన్ని చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని మండిపడ్డారు. ప్రజలకు అనుమానం రాకుండా ఉండాలనే హైడ్రా కమిషనర్ ను కలిసి ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారని చెప్పారు. గతంలో 1987లో మా తాతగారు కొన్న వ్యవసాయ భూమిని తప్పుడు ఆ




రోపణలతో పోలీసులు అండదండలతో తన కుటుంబ సభ్యుల భూములను కొల్లగొట్టి ఫ్యాక్టరీలను కూల్చారని తెలిపారు. కానీ మేము న్యాయపరంగా జరిగిన అన్యాయాన్ని ఎదుర్కోవడానికి కోర్టులో కేసు వేసామని అన్నారు. టీఎన్జీఓస్ కాలనీలో 1000 గజాల పార్కు స్థలం కబ్జా చేసి అపార్ట్మెంట్ కట్టి డ్రైవర్ పేరు పై సేల్ డీడ్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అంతేకాక మైలార్దేవ్పల్లి సర్వేనెంబర్ 156/1 లో ప్రభుత్వ భూములను అక్రమంగా లే అవుట్ చేసింది మీరు కాదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. శంషాబాద్ రూన్సీమియాగుడాలో గోల్డ్ స్టోన్ వ్యక్తితో కుమ్మక్కై రైతుల భూములను అన్యాయంగా దౌర్జన్యంగా లాక్కున్న చరిత్ర మీదని దుయ్యబట్టారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, భూ కుంభకోణాలను త్వరలోనే బయటపెడతామని ఎవరికి భయపడేది లేదని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారా గూడం మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, కొమరయ్య, బొక్క బాల్రెడ్డి విజయ్ కుమార్. సందీప్, నిఖిల్, డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సిరిసిల్ల పట్టణ కార్యదర్శిగా ఎలిగేటి రాజశేఖర్

## సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్

వాస్తవం : సిరిసిల్ల



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ కార్యదర్శిగా రాజశేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ....కొత్తగా ఎన్నికైన పట్టణ కార్యదర్శి రాజశేఖర్ పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాడాలని. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు అన్నల్ దాస్ గణేష్, సురం పద్మ, మిట్టపల్లి రాజమల్లు, జిందం కమలాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్‌లో ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేత



వాస్తవం : మాడుగుల


రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతీలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పుల పద్మ భర్త కొప్పుల (వకీల్ )సత్యయ ఇంటి నిర్మాణం ఫినిషింగ్ కొరకు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిమెంట్ బస్తాలు ఇప్పించడం జరిగింది వెంకటేష్ కు కొప్పుల పద్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆరెస్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పగుడాల శ్రీశైలం నాయకులు కొప్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మల్యాల అజయ్ ఆదివారం ఈతకు వెళ్లి బావిలో గల్లంతవడంతో గజ ఈతగాళ్ళతో వెతుకుతున్నారు సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై జిల్లెల్ల రమేష్ చేరుకున్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190



# బంకీపూర్ అసెంబ్లీ స్థానం నుంచి జన్ సురాజ్ పార్టీ పోటీ

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామాతో ఖాళీ అయిన బంకీపూర్ అసెంబ్లీ స్థానం నుంచి జన్ సురాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. బంకీపూర్‌లో బీజేపీని ఓడించే సామర్థ్యం జన్‌సురాజ్ పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. జన్ సురాజ్ పార్టీ 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి 238 సీట్లలో పోటీ చేసింది. అయితే ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది.అయితే అధికార ఎన్డీయే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఎన్నికలకు ముందు పథకాల పేరుతో ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున ఇచ్చిందని, ఇదే ఎన్నికల ఫలితాలను దెబ్బతీసిందని ఫలితాల అనంతరం ప్రశాంత్ కిషోర్ విశ్లేషించారు. బీజేపీకి దశాబ్దాలుగా కంచుకోటగా ఉన్న బంకీపూర్ నియోజకర్గం నుంచి గతం అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నబిన్ పోటీచేసి వరుసగా ఐదోసారి విజయం సాధించారు. ఆర్జేడీపై 50 వేల ఓట్ల ఆధిక్యంలో ఆయన గెలుపొందగా, జన్ సురాజ్ పార్టీ మూడో స్థానంలో నిలించింది.అయితే నితిన్ నబిన్ గత జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం రాజ్యసభకు ఎన్నిక కావడంతో గత నెలలో బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన రాజీనామా చేశారు. దాంతో బంకీపూర్‌లో ఆరు నెలల్లోపు ఉపఎన్నిక జరగాల్సి ఉంది. బంకీపూర్ నియోజకవర్గం నుంచి జన్ సురాజ్ పోటీ చేస్తుందని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్.. ఆ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీచేసే అవకాశాలపై నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీనిపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పార్టీ సంస్థాగత పనులపై దృష్టి సారించేందుకే తాను గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, పార్టీ సమష్టి నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని అన్నారు.జన్ సురాజ్ పార్టీ బీహార్ అధ్యక్షుడు మనోజ్ భారతి మాట్లాడుతూ.. నితిన్ నబిన్ జాతీయ అధ్యక్షుడు కావడంతో బంకీపూర్ నియోజకవర్గం ఇప్పుడు వీవీఐపీ సీటుగా మారిందన్నారు. దాంతో బీజేపీ కూడా శక్తివంచన లేకుండా గెలిచేందుకు ప్రయత్నిస్తున్నదని, జన్



సురాజ్ నుంచి గట్టి నేతను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గత 20 రోజులుగా నియోజకవర్గ ప్రజలతో మాట్లాడుతున్నామని, ప్రశాంత్ కిషోర్‌ను తమ అభ్యర్థిగా చూడాలని బంకీపూర్ కోరుకుంటున్నట్టు తమ పరిశీలనలో తేలిందని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక వర్గం, ప్రశాంత్ కిషోర్ అంగీకరిస్తే ఈసారి పోటీ రసవత్తరంగా ఉంటుందని చెప్పారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**వాస్తవం: మాడుగులపల్లి:**

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత లు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ




జెడ్పిటిసి పుల్లెంల సైదులు, సర్పంచులు ఆర్రూరి నరేష్, అండెం రేణుక యాదయ్య, పందిరి మారయ్య, బొమ్మ కంటి కల్పనకిరణ్,జూలకంటి సైదిరెడ్డి, కునుకుంట్ల అంజయ్య, మాజీ సర్పంచ్ లు మంగా యాదగిరి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి , అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, నాయకులు చేపూరి సత్యనారాయణ, చింతకాయల సతీష్,కాటేపల్లి వెంకన్న, దాసిరెడ్డి వెంకటరెడ్డి, కర్ర వెంకటరెడ్డి, కట్ట కృష్ణారెడ్డి,వడ్డే శ్రీనివాస్ రెడ్డి, గనిపల్లి మోహన్, భూపతి ఉషయ్య,కోడూరు కోటి, బొమ్మకంటి గణేష్, ద్రైద కృష్ణ, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంబైపై ఘన విజయంతో ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్..

**ఢిల్లీ, పంజాబ్, కోల్‌కతా ఇంటికి**

పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ చివరి బెర్తును రాజస్థాన్ రాయల్స్ పట్టేసింది. ఉత్కంఠ పోరులో అదిరే ఆటతో ముంబై ఇండియన్స్‌కు చెక్ పెట్టిన రాజస్థాన్.. ఎలిమినేటర్ ఆడాలనుకున్న పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఇంటికి పంపింది. వాంఖడేలో జోఫ్రా ఆర్చర్(32, 3-17) ఆల్‌రౌండ్ షోతో ముంబై బెంబేలెత్తిపోయింది. భారీ ఛేదనలో సూర్యకుమార్ యాదవ్(60) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్‌ను రాజస్థాన్ ఢీకొట్టనుంది.చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సమిష్టి కృషితో ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. గెలిస్తేనే ఎలిమినేటర్ బెర్తు దక్కనున్న వేళ జోఫ్రా ఆర్చర్(32, 3-17) చెలరేగాడు. వాంఖడేలో ముంబై ఇండియన్స్ బౌలర్లను బాదేసిన అర్చర్.. అనంతరం



బంతితోనూ ఆ జట్టు బ్యాటర్లను వణికించాడు. బ్రిజేష్ శర్మ(2-26), బర్గర్(2-43) కీలక వికెట్లు తీసి సహకరించగా 8వ విజయం.. 16 పాయింట్లతో రాజస్థాన్ ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుంది.

# ఖరీఫ్‌కు ఎల్‌నినో ఎఫెక్ట్?

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీనిపై ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని చెప్పారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.ప్రస్తుతం దేశంలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టాలు సంతృప్తికరంగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశమని చెప్పారు. కాగా రుతుపవనాలపై తుది అంచనాను వాతావరణ శాఖ ఈ నెలాఖరులో విడుదల చేసే అవకాశం ఉంది.

# విద్యుత్ వినియోగదారులందరీపై ఆర్డీఎస్ఎస్ పిడుగు

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులందరీ పై పెను భారం పడే పథకానికి ప్రభుత్వం అంగీకరించడం దారుణమని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేబినెట్‌లో ఆర్డీఎస్-ఎస్ పథకానికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపిం దని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ కేంద్ర పథకాన్ని తన గొంతులో ప్రాణం ఉండగా ఒప్పుకునేది లేదని గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ అడ్డుకున్నాడని తెలిపారు. కేంద్రం ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చిన అంగీకరించలేదని వెల్లడించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఆర్డీఎస్ఎస్ కింద ఇళ్లకు, వ్యవసాయ మోటార్లకు పెట్టిన స్మార్ట్ మీటర్లను అక్కడి ప్రజలు పీకేసి తగలబెడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే స్మార్ట్ మీటర్లను తెచ్చి తెలంగాణ ప్రజల నెత్తిన పెట్టాలని కేబినెట్ ఆమోదం తెలిపిందని ఆరోపించారు. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్ల వద్దనే స్మార్ట్ మీటర్లు పెడుతామని అంటూనే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పెట్టే అవకాశముందని వివరించారు. పేదలను ఉద్ధరించేందుకు ఆర్డీఎస్ఎస్ కాదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మంచినీళ్ల నల్లాలకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతారని తెలిపారు. విద్యుత్ సంస్థను ప్రైవేటీకరించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ వల్ల రైతులపై, వినియోగదారులపై పెనుభారం పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ఒత్తిళ్లతో యూపీ ప్రభుత్వం ఆర్డీఎస్ ఎస్‌ను ఉపసంహరించుకోగా అదే కాంగ్రెస్ తెలంగాణలో అమలుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, రైతులు, వినియోగదారులంతా సంఘటితమై ప్రభుత్వంపై ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

## ఏపీ సర్కారుకు హరీశ్‌రావు డిమాండ్



జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన, కూటమి ప్రభుత్వం పైన ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు, జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్‌కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది.ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా చేశారు. దాంతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు.ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ పోస్టుపై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

